సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 14, మే 2024 పేజీలు - 8

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నల్గొండ అదనపు ఎస్పీ బి.రాములునాయక్ చింతపల్లి మండలంలో పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. మొదట గోడకొండ్ల గ్రామంలోని ఒకటి, రెండు, మూడు, నాలుగు బూతులను పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని ఆయన తెలిపారు. ఓటర్లకు సౌకర్యాల గురించి ఆరా తీశారు. నాంపల్లి సీఐ. నవీన్ కుమార్, చింతపల్లి ఎస్సై బి.యాదయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ పోలింగ్

- నల్గొండ 70.36%, భువనగిరి 72.34%
- ఉదయం నుండే బారులు తీరిన ఓటర్లు
- సాయంత్రం వరకు కొనసాగిన పోలింగ్







**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 2 పార్లమెంట్ పరిధిలో పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు ఉదయం 7 గంటలకే పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. నల్లగొండ లోక్‌సభ పరిధిలో సాయంత్రం 5 గంటల వరకు 70.36% పోలింగ్ కాగా భువనగిరి పార్లమెంట్ పరిధిలో 72.34 % ఓట్లు పోలైనట్లు సమాచారం. నల్లగొండ లోక్‌సభ పరిధిలో 3 గంటలకు నల్లగొండ 64.67, దేవరకొండ 49.30, సాగర్ 63.29, మిర్యాలగూడ 54.72, హుజూర్‌నగర్ 64.87, కోదాడ 63.79, సూర్యాపేటలో 59.70 శాతం ఓట్లు పోలైనాయి. భువనగిరి లోక్‌సభ పరిధిలో ఇబ్రహింపట్నం 63.13, మునుగోడు నియోజకవర్గంలు 79.67, భువనగిరి 74.24, నకిరేకల్ 72.34, తుంగతుర్తి 71.13, ఆలేరు 79.12, జనగామ నియోజకవర్గ పరిధిలో 70.25 శాతం ఓట్లు సాయంత్రం 5 గంటల వరకు పోలైనాయి. సాయంత్రం 6 గంటల తర్వాత కూడా కొన్ని పొలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు సమాచారం. భువనగిరి, నల్గొండ లోక్‌సభ పరిధిలో ఎన్నికలు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా జరిగాయి. ఈవిఎంలను దుప్పలపల్లి గోదాంలో 3 అంకెల భద్రతతో ఉంచినట్లు కలెక్టర్ హరిచందన దీప్తి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో జిల్లా ఎస్పీ చందన దీప్తి, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. నల్గొండ లోక్‌సభ పరిధిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబ సమేతంగా నల్లగొండ పబ్లిక్ హైస్కూల్‌లో ఓటు వేయగా, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా కుటుంబ సమేతంగా ఎం.వి.ఆర్.హైస్కూల్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పద్మావతిలు నయానగర్ స్కూల్‌లో ఓటు వేశారు. మొత్తానికి రెండు లోక్‌సభ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### సీపీ తరుణ్ జోషి ఐపీఎస్



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహేశ్వరం జోన్, ఎల్బినగర్ జోన్, మల్కాజిగిరి జోన్, భోంగిరి జోన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి ఎన్నికల సరళిని పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా జరుగుతున్నట్టు తెలిపారు. రాచకొండకు సంబంధించిన ఆరువేల మంది పోలీసు సిబ్బంది తోపాటు 2500 మంది అదనపు కేంద్ర బలగాలు సంయుక్తంగా బందోబస్తు విధులను నిర్వర్తిస్తున్నట్టుగా పేర్కొన్నారు. ముందస్తుగా తీసుకున్న భద్రత చర్యల వల్ల పకడ్బందీ ఏర్పాట్ల మూలంగా ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగడం లేదని పేర్కొన్నారు. రాచకొండ ఐటీ సెల్ ద్వారా సోషల్ మీడియా అకౌంట్లను నిర్వహిస్తున్నామని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడానికి ఎన్నికల అధికారులతో కలిసి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కమీషనర్ వెంట ఆయా జోన్‌ల డీసీపీలు, యాదాద్రి భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర ఐపిఎస్, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపీఎస్, మహేశ్వరం డీసీపీ సునీత, ఏసీపీలు ఇతర అధికారులు ఉన్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న లిప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వంగపల్లిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, బహుపేటలో ఎంపీపీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చీర శ్రీశైలం ఓటు వేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తాను ఓటు హక్కును వినియోగించుకున్నానని, ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజా పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని ప్రజలందరూ ఉదయం నుండి పోలింగ్ స్టేషన్స్ వద్ద ఓట్లు వేస్తున్నారని తెలిపారు. ప్రజా పాలనలో ఐదు గ్యారంటీలను అమలు చేయడంతో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తున్నారని తెలిపారు. వీరి వెంట సైదాపురం మాజీ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, కానుగు బాలరాజ్ తదితరులు ఉన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

సీఎం మేనకోడలు చందన శ్రీ

వివరాలు 8లో

# పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఓటు అనేది సామాన్యుల స్వరమని.. పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే మతతత్వానికో, ప్రాంతీయతత్వానికో, కులతత్వానికో, ఇతరాత్ర ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని నేతలు సూచించారు. సోమవారం పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తత్వ గ్లోబల్ స్కూల్, 243 బూత్ లో క్యూ లైన్ లో శ్రీశైలం గౌడ్ నిలబడి తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక భాద్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ప్రజలను కోరారు.ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ నేత, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా గాజులరామారం లోని తత్వ గ్లోబల్ స్కూల్ లో కాంగ్రెస్ నేత, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఓటు వేశారు. ప్రతి ఒక్కరు ఓటింగ్ లో పాల్గొనాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటం, స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరం కంకణబద్దులం కావాలన్నారు. ఓటు ద్వారా మచ్చలేని వ్యక్తులను చట్టసభలకు ఎన్నుకోవటం... వారికి పరిపాలన పగ్గాలు అప్పగించటం మన చేతుల్లోనే ఉందని కూన శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పోరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు తిరుమలనగర్ మండల పరిషత్ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ప్రజల బంగారు భవిష్యత్తు కోసం భాద్యత కలిగిన పౌరులుగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు.

వెంగళ్ రావునగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని లో ఓటుహక్కు వినియోగించుకున్న కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి





బంజారాహిల్స్ రోడ్ నెం 02, షేక్ పేట ఎంఆర్ఓ కార్యాలయంలో కుటుంబ సభ్యులు, కాలనీ వాసులతో కలసి ఓటు హక్కు వినియోగించుకున్న ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి ఓటు రాజ్యాంగం ఇచ్చిన ఆయుధమని, మన భవితను నిర్ణయించుకునే సాధనమని అన్నారు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

## కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు

### కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు తధ్యమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం గత నెలరోజులుగా ఎండలు మండిపోతున్నప్పటికీ అహర్నిశలు శ్రమించి, రాతన్రక, పగలనక గడప గడపకు తిరిగి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలువు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను, ఏఐసీసీ ప్రకటించిన పాంచ్ న్యాయ్ పథకాలను ఓటర్లకు వివరించి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృాఎషి చేసిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారిని వెన్నంటి ఉండి నడిపించిన నాయకులకు నా హృాఎదయ పూర్వక కృాఎతజ్ఞతాభివందనములు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల కష్టం ఊరికే పోదని, పోలింగ్ సరళిని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం అని నమ్మకం కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నిరంతరం కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ కడుపులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న గొట్టిముక్కల పాండురంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు పట్టభద్రుల జేఏసీ అధ్యక్షుడు గొట్టుముక్కల పాండురంగా రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వాడతారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించారని ప్రతి ఒక్కరు ఓటు వేసి ఐదేళ్ల తమ జీవిత భవిష్యత్తును మార్చుకోవాలన్నారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న వివి రావు దంపతులు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఎన్నికల నిఘా సమితి అధ్యక్షుడు వివి రావు దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని 5వ పేజీలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో వివి రావు ఆయన సతీమణి గీత ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వివి రావు మాట్లాడుతూ ఓటు హక్కు సామాన్య మానవునికి వజ్రాయుధమని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని భారతదేశ ఔన్నత్య ఆదర్శానికి తోడ్పాటు అందించాలని కోరారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న గొట్టిముక్కల పద్మారావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:కూకట్ పల్లి సీనియర్ నాయకులు గొట్టిముక్కల పద్మారావు ఆయన సతీమణి విజయలక్ష్మి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని డిఏవి స్కూల్ లో గొట్టిముక్కల పద్మారావు దంపతులు సోమవారం ఉదయం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు ఒక హక్కే కాదు ఆయుధం

**- ప్రతి ఓటర్ తమ ఓటును సద్వినియోగం చేసుకోండి**

**-సలోజిపల్లి మస్జిద్ ఈ ఖాద్రీయా కమిటీ సదర్ మహమ్మద్ శబొద్దీన్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సాలోజిపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో సలోజిపల్లి మస్జిద్ ఈ ఖాద్రీయా కమిటీ సదర్ మహమ్మద్ శబొద్దీన్ తన కుటుంబంతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు.

## కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం శేరిలింగంపల్లి నియోకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ కుటుంబంతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వివేకానంద నగర్ లోని సొసైటీ ఆఫీస్ లోని పోలింగ్ కేంద్రంలో సతీమణి శ్యామలాదేవి,కుమారుడు పృాఎథ్వీ,కోడలు భార్గవి,కార్పొరేటర్ రోజాదేవి రంగారావు కుటుంబంతో క్లిసి ఓటు హ్క్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. దాన్ని వినియోగించుకోవడం మన బాధ్యతని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని శేరిలింగంపల్లి,హఫీజ్ పెట్,చందానగర్,మియాపూర్,మాదాపూర్,గచ్చిబౌలి డివిజన్ లలో ఓటింగ్ సరళిని స్థానిక కార్పొరేటర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.

## కష్టపడి పనిచేసిన బిజెపి నేతలకు కృతజ్ఞతలు

### రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు తధ్యమని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి అన్నారు.

చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కోసం గత నెలరోజులుగా ఎండలు మండిపోతున్నప్పటికీ అహర్నిశలు శ్రమించి, రాతన్రక, పగలనక గడప గడపకు తిరిగి భారతీయ జనతా పార్టీ అధిష్టానం పిలువు మేరకు భారతీయ జనతా పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలతో పాటు వారికి వెన్నంటి ఉండి నడిపించిన నాయకులకు తన హృాఎదయ పూర్వక కృాఎతజ్ఞతాభివందనములు తెలిపారు. బిజెపి నాయకులు కార్యకర్తలు శ్రేణుల కష్టం ఊరికే పోదని, పోలింగ్ సరళిని చూస్తుంటే చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు విజయం తథ్యం అని నమ్మకం కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నిరంతరం కష్టపడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుంది అన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ రాగం కుటుంబ సభ్యులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్లగండ్ల లక్ష్మి విహార్ ఫేష్ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో రాగం నాగేందర్ యాదవ్ సతీమణి రాగం సుజాత,తనయులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ కలిసి కార్పొరేటర్ రాగం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాలి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాలని, ఓటు ఒక హక్కే కాదు ఆయుధం కూడా అని, ప్రతి ఓటర్ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ, శంభీపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు వినియోగించుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు.

## బీజేపీ వస్తుందని ధీమా వ్యక్తం చేసిన మేకల హర్ష



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సోమవారం రోజు జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ నాయకులు మేకల కీర్తి హర్ష కిరణ్ బీజేపీ కార్యకర్తలు వారి ఓటును బీజేపీకి వేసి కేంద్రంలో మళ్లీ బీజేపీ వస్తుందని ధీమా వ్యక్తం చేసారు. స్థానికంగా ఉన్న పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు దత్తు నాగరాణి, నాగమణి శ్రీనివాస్ శ్యామ్ నవీన్, బాలయ్య, రాజేందర్, సుధాకర్ రాజ్, రాంరాజ్, వెంకటేష్, సాయికుమార్, రమేష్, చేతన్య, వనమాల శ్రీను, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

## ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వియోగించుకోవాలి : కార్పొరేటర్ కాసాని శిరీష



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వియోగించుకోవాలని ఓటర్లను కోరారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ కాసాని శిరీష పేర్కొన్నారు. సోమవారం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నిజాంపేట్ మున్సియల్ కార్పొరేషన్ పరిధిలోని బచుపల్లి లో గల జెడ్పీహెస్ ఎస్ స్కూల్ లో ర్పొరేటర్ కాసాని శిరిష, సీనియర్ నాయకులు కాసాని వీరేష్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించాలి అని అన్నారు. భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందని , ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గాంధీ పిలువునిచ్చారు. నేను కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నాను అని, రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా ప్రజలు పోలింగ్ లో పాల్గొంటున్నారని అన్నారు. ప్రజాస్వామ్యం బలపడలంటే అందురు ఓటింగ్ లో పాల్గొనాలి అని అన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశం భారత్ దేశం అని, ప్రజలు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకువాలి అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

## ఓటు వేసిన కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సోమవారం రోజున ప్రముఖ పారిశ్రామికవేత్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగులూరి సాయిబాబా కుటుంబ, మంత్రి సమేతంగా కిందిబస్తీలోని బలభక్త సేవా సంఘంలో తన ఓటును వినియోగించుకున్నారు.

### ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి : మేయర్ నీలా గోపాల్ రెడ్డి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియో గించుకోవాలి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఓటర్లకు పిలువునిచ్చారు. సోమవారం విజ్ఞాన్ స్కూల్ పోలింగ్ కేంద్రానికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి దంపతులు వెళ్ళి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి అని, అది మన అందరి బాధ్యత అని అన్నారు. ఆలస్యం చేయకుండా ప్రతీ ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని, అదే విధంగా ఓటు హక్కు ఉన్న వేరే వాళ్ళతో కూడా ఓటు వేయించాలి అని తెలిపారు.

## అత్యంత విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : కె.పి.విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల్లో అత్యంత విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సినబాధ్యత ప్రతి ఒక్క ఓటరుపై ఉందని కె.పి.విశాల్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లో, సత్ గ్యాన్ హైస్కూల్లో, బూత్ నంబర్ 504లో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.







జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో జుబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్ లొ పలువురు ప్రముఖులు ఓటు వేశారు. జూబ్లీహిల్స్ లో ఓటు వేసిన తెలంగాణ డీజీపీ రవి గుప్త. జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్లో తన సతీమణి నమ్రతతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసొన మహేష్ బాబు. గచ్చిబౌలి ఎంపీపీ స్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్న హీరో నాని దంపతులు. ఓబుల్ రెడ్డి స్కూల్ లో ఓటు క్యూ లైన్ వెళ్లి ఓటు వేసిన జూనియర్ ఎన్టీఆర్.

## ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు : కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ పేర్కొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చింతల్ లోని త్రివేణి టాలెంట్ స్కూల్ లో గల బూత్ నెంబర్ 495 లో ఓటు హక్కును కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ వినియోగించుకున్నారు. ప్రతీ ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్యం బలోపేతానికి సహకరించాలని కార్పొరేటర్ కోరారు.



యూసఫ్ గూడ డివిజన్ వెంకటగిరి వాల్టర్ మెమోరియల్ హై స్కూల్ లో ఓటు వేసిన రాష్ట్ర బీసీ నాయకులు వి.చిన్న శ్రీశైలం యాదవ్, చిత్రపురి హిల్స్ వైస్ ప్రెసిడెంట్ వి.ప్రవీన్ కుమార్ యాదవ్(వెంకట్ యాదవ్) తదితరులు . జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఓటు హక్కును వినియోగించకున్న బీజేపీ నాయకుడు రవిప్రసాద్ గౌడ్.

## ఓటు హక్కును వినియోగించుకున్న భజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః

పార్లమెంట్ ఏన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన లోక్‌సభ ఏన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని గోషామహల్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో బజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రానికివెళ్ళి తన ఓటు హక్కును పూర్తిగా వినియోగించుకున్నారు.





ఓటు సమాజ సేవకురాలు ప్రకాశం ట్రస్ట్ ప్రతినిధి వాణి ప్రదీప్ విద్యానగర్ ఎస్ వీ ఎస్ కాలేజీ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముషీరాబాద్ మేజర్ న్యూస్

సూర్య

14-05-2024 మంగళవారం

# ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు



మునుగోడు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వట్టి శేఖర్ మండలంలోని కోతులారం గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిది అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు ఓటములను నిర్ణయించే అధికారం ఓటర్లకు ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారా ప్రభుత్వాలను ఏర్పాటు చేసి హక్కు కలిగి ఉందన్నారు.ఓటు వేయడం అనేది మనందరి బాధ్యత. భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరులు బాధ్యతగా వినియోగించుకొవలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుని నవ భారతాన్ని నిర్మించాలి అని అన్నారు.

సాధారణ లోక సభ ఎన్నికలకు నిర్వహించిన పోలింగ్ సోమవారం



మునుగోడు మండలంలో ప్రశాంతంగా ముగిసింది.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండల వ్యాప్తంగా పోలింగ్ 84.84 శాతం నమోదు అయింది. అన్ని గ్రామాలలో యువకులు, పెద్దలు స్వచ్ఛందంగా తన ఓటును ఉదయం నుండి సాయంత్రం వరకు తన.ఓటు హక్కును వినియోగించుకున్నారు.



బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ సోమవారం మునుగోడు మండలంలోని కోతులారం గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది అన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును



వినియోగించుకోవాలని మునుగోడు మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని కిష్టా పురం గ్రామంలో తన గ్రామస్తులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు ఉన్నా వారందరు విధిగా పోలీసు కేంద్రాలకు వచ్చి తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

***డిండి ;*** మండల వ్యాపితంగా పార్లమెంటు ఎన్నికలు ప్రాశాంతంగా ముగిసినాయి. మండల పరిదిలోని 38 గ్రామ పంచాయితిలలో ఎక్కడ ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. అభ్యర్దులు ఎంతమంది పోటిలో వున్నా కాంగ్రేస్, బిఆర్‌యస్, బాజాపా అభ్యర్దులకు మాత్రమే ఓటింగ్ జర్గింది. ఆయా పార్టిలు గత నేల రోజులుగా మైకులు పెట్టి ఎంత మోత్తుకున్నా, ఇప్పుడు, గతంలో వారు చేసిన అభివృద్ది పనులు చేప్పినా వింటునే ప్రజలు ఎంచుకునే అభ్యర్దిని ఎవరు మార్చలేక పోయారన్నది నిజం. అనేక గ్రామాల్లో ఎంత ప్రచార ం నిర్వహించిన సాదారణ







ఓటరు వాటిని పట్టించుకోలేదని చేప్పక తప్పదు. మూడునేలలకు ముందు అసెంబ్లి ఎన్నికలు జర్గడంతో మరల ఓటులో పాల్గోనడానికి ప్రజలు అంత సముఖుత లేకపోవడం, దానికి తోడు ఆయా రాజకియ పార్టిలు నగరాల్లో నివాసం వుండే వారిని ఓటు రమ్మని ఆడగక పోడవడంతో కొంత ఓటింగ్ శాతం పడిపోయిందని వాదలను బలంగా వున్నాయి. మండల వ్యాపితంగా ముఖ్యంగా మండల కేద్రంలో సైతం అనేక మందిని కనీసం మా పార్టికి ఓటు వేయండి అని అడగలేదంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఖర్చులు అందలేదని , పెట్టుబడులు రాలేదని వచ్చినా సరిపోలేదని సాకులు వినిపిస్తునన్నయి. ఏది ఎమైనా ఎన్నికలు సాజావుగా సాగినందకు అదికారులు , ఇటు ప్రజా ప్రతినిదులు చోటా మోటా నాయకులు హర్షం వ్యక్తంచేసున్నారు. ఓటింగ్ శాతం పడిపోవడం వల్లా పలితాల్లో ఏ మార్పులు చోటు చేసుకుంటాయో నని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఓటింగ్‌లో మహిళులు వృద్దులు యువతలో , రైతుల్లో కొంత బాగం కాంగ్రేస్ వైపు మొగ్గు చూపగా, రైతులు, బిఆర్‌యస్ వైపు , యువత బాజాపా వైపు మొగ్గు చూపారని విశ్లేషకుల అంచనాలు. బిఆర్‌యస్ నాయకులు అదిక మొత్తంలో కాంగ్రేస్‌లో చేరడంతో కాంగ్రేస్ కు మండల పరిదిలో కొంత లాభం వచ్చిందని , కొన్ని గ్రామాల్లో అదిక మొత్తంలో కాంగ్రేస్ వైపు వున్నారని , మండల పరదిలో ముఖ్యంగా ఉమ్మడి వీరబోయిన పల్లి గ్రామంలో కాంగ్రేస్‌కు తప్పా మరే పార్టికి ఎజెంటు లేకపోవడం , వావిల్‌కొల్, ఎర్రగుంట పల్లి, శాంతిగూడెం, నమిలిపూర్, చేర్కుపల్లి, రామాంతాపూర్, తౌక్లాపూర్ తదితర గ్రామాల్లో కాంగ్రేస్ కు అదిక మొత్తంలో పడ్డాయనడంలో ఆశ్చర్యం లేదు. ఎ గ్రామాల్లో చూచినా 65 నుండి 70 లోపల ఓటింగ్ శాతం నామోదు కావడం విశేషం. మండల కేంద్రమైన డిండిలో 67 శాతం నమోదు, మండల పరదిలో అత్యదిక శాతం పోలింగ్ జర్గింది . దేవరకొండ ఎమ్మేల్యే నేనావత్ బాలునాయక్ తమ ఓటు హక్కును దేవరకొండలో తన సతి మనితో కలిసి వినియోగించుకున్నారు.

**కోదాడ :** కోదాడ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటు





వేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ఆసక్తి చూపారు. వృద్ధులు, అనారోగ్య పీడితులు, వికలాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే నిమిత్తం అధికారులు ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించడంతో వీల్ చైర్లలో వచ్చి ఓటు వినియోగించుకున్నారు. గ్రామాల్లో ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. నియోజకవర్గంలో ఓటింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.



వలిగొండ పట్టణంలోనీ పోలింగ్ బూత్ నందు పోలింగ్ స్టేషన్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

# ఆహ్లాదకరంగా మెడల్ పోలింగ్ కేంద్రం

నడిగూడెం, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడల్ పోలింగ్ కేంద్రం ఆహ్లాదకరగా ఉందని ఓటర్లు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన పార్లుమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటర్లు ఎండా వేడిమికి ఇబ్బందుల గురి కాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద తాటాకులతో సలవ పందిళ్ళు ఏర్పాటు చేసిన మెడల్ పోలింగ్ కేంద్రాల లాగే అన్ని పోలింగ్ స్టేషన్లో మెడల్ కేంద్రాల లాగా ఏర్పాటు చేయాలని ఓటర్లు తెలిపారు.

# సంస్థాన్‌లో దొంగ ఓటు కలకలం

సంస్థాన్‌నారాయణపురం (మేజర్‌న్యూస్)ః నారాయణపురం మండల కేంద్రంలో దొంగ ఓటు కలకలం రేపింది. మండలంలోని చిలువేరు శ్రావణి అనే మహిళ 100వ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోనటకు పోలింగ్ వెళ్ళగా అప్పటికే ఓటు వేశారని అధికారులు చెప్పడంతో కంగుతింది. నా ఓటు ఎవరు వేశారని అని అధికారులు ప్రశ్నించగా అధికారులు ఆ మహిళను సాయంత్రం పిలిచి టెండర్ ఓటు హక్కును కల్పించారు. కాసేపు నాయకులకు పోలీసులకు ఘర్షణ వాతావరణం నెలకోంది.

# ఈవీఎంలపై అవగాహన



కోదాడ, మేజర్‌న్యూస్ : కాపుగల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈవీఎంల పై అవగాహన కల్పించారు. ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, హనుమంతరావు, గ్రామ శాఖ నాయకుడు అప్పారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమాచార వికాస్ సమితి శిషణ శిబిరం విజయవంతం చేయండి : కృష్ణారెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఆర్‌టిఐ యాక్ట్-2005 పై ఒకరోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం, నెలవారీగా ఆదాయం పొందే విధానం. సమాచార హక్కు వికాస సమితిలో ఉన్న సభ్యులకు అదేవిధంగా మండల కమిటీ అధ్యక్షులకు నియోజకవర్గ అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులకు కమిటీలలో ఉన్న బాధ్యులకు నూతన సభ్యులకు, జర్నలిస్టులకు ప్రాధాన్యత. ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం హైదరాబాదు, చైతన్యపురిలో మే 19 -2024 ఆదివారం ఉదయం 10-00 నుండి సాయంత్రం 4-00 వరకు శిక్షణ వుండును. మెటీరియల్ ఇవ్వబడును. మధ్యానం భోజనం వుండును. ఈ శిక్షణా కార్యక్రమంలో సమాచార హక్కు చట్టంపై, వివిధ చట్టాలు, హక్కులు వాటి పై అవగాహన, సందేహాలను నివృత్తి, సమాచార హక్కు,చట్టాలను అనుసరించి ప్రజల సమస్యల పరిష్కారం విధానం, సేవ చేస్తూనే ఆదాయం పొందే మార్గాలపై చట్టబద్ధమైన విధానాలను తెలియజేయడంతో పాటు కావలసిన మెటీరియల్‌ను ఉచితంగా అందజేయడం జరుగుతుంది. కావున ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న సభ్యులు కేవలం 500 రూపాయలు 99496 49766 కు గూగుల్ పే,లేదా ఫోన్ పే చేసి మీ పేరు మండలం జిల్లా పేరు పంపి ముందుగా నమోదు చేసుకోవలెను. రెండవ నెల వారంలో 2 రోజులు అనగా నెలలో 8 రోజులు పని, మూడవ నెలలో వారంలో 3 రోజులు అనగా 12 రోజులు.. (మీకు తీరిక వున్న రోజులు) పని చేసిన వారికి మొత్తం 24 రోజులు ప్రాక్టికల్ వర్క్ పూర్తి చేసిన వారికి నాల్గవ నెలలో 4 వేలు, ఐదవ నెలలో 5 వేలు, ఆరవ నెలలో 6 వేలు, ఏడవ నెలలో 7 వేలు, ఎనిమిదవ నెలలో 8 వేలు తొమ్మిదవ నెలలో 9 వేలు, పదవ, పదకొండవ, పన్నెండవ నెలల్లో 10 వేలు జీతం వచ్చేలా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. మొదటగా మండలానికి 2 ఇద్దరినీ మాత్రమే తీసుకుంటున్నము.

# ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట 170వ పోలింగ్ బూత్‌లో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్, యువ నాయకుడు సంపత్ కుమార్.





**బీబీనగర్ :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం స్థానిక జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆమె పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు పీవి శ్యామ్ సుందర్ రావు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. రాఘవా పురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి నెమురగోముల గ్రామంలో ఓటు వేశారు. ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్ వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేశారు.

**కోదాడ టౌన్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి



దంపతులు పట్టణంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణంలోని అనంతగిరి రోడ్డులో ఉన్న గ్రేస్ వాలీస్ ఐడియల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన 182వ బూత్‌లో ఓటు వేశారు. సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, మంగమణి, కెఎల్‌ఎన్ ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

**శాలిగౌరారం :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి శాలిగౌరారం మండలం బాలిశెట్టిగూడెంలో ఆయన పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. అనంతరం ఓటు వేశారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మండలంలో పలు పోలింగ్ బూతులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో అయినా మాట్లాడుతూ ఈవీఎం మిషన్లు సీరియల్ ప్రకారంగా పెట్టలేదని కావాలనే ఇలా చేశారని యాదాద్రి భువనగిరి కలెక్టర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు. ఈవీఎం మిషన్లను వరుస క్రమంలో పెట్టకపోవడం మూలంగా ఓటర్లు కన్ఫ్యూజన్ అవుతున్నారని ఆయన తెలిపారు. వెంటనే ఎన్నికల కమిషన్ అధికారులు స్పందించాలని కోరారు.





టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర్‌రావు దంపతులు ఓటు వేశారు



కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వి ఏసయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు




కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు గుడిబండ గ్రామంలో ఓటు వేశారు




కాపుగల్లులో ఓటు వేసిన పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం



రామలక్ష్మీపురంలో ఓటు వేసిన పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి



రామలక్ష్మీపురంలో ఓటు వేసిన కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకుడు అన్నెం పాపిరెడ్డి

**కోదాడ :** దోరకుంట గ్రామంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బీజేపీ



నాయకుడు రెడ్డిబోయిన జ్ఞానేందర్ ఓటు హక్కు వినియోగించుకోవడంతో పాటు గ్రామస్తులకు ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామం నుంచి బీజేపీకి భారీగా ఓట్లు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. నరేష్, రవి కుమార్ పాల్గొన్నారు.

**చింతపల్లి :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చింతపల్లి మండల వ్యాప్తంగా మొత్తం 57 పోలీస్ స్టేషన్లో 43774 ఓటర్లు ఉండగా 33591 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఏ లాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చింతపల్లి పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ సందర్భంగా పలువురు అధికారులు, రూటు ఆఫీసర్లు పోలీసులు పరిశీలించారు. ఎన్నికలకు సహకరించిన ప్రజలకు, ఓటర్లకు ఎమ్మార్వో పి.విజయకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. జడ్పిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు వారి సొంత గ్రామం గొల్లపెల్లిలో ఓటు హక్కు అదేవిధంగా ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ సొంత గ్రామం గోడకొండ్ల గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ నుంచి ఓటర్లు సొంత ఊరికి రావడంతో సాగర్ హైవే కిక్కిరిచిపోయింది. అదేవిధంగా గ్రామాలలో పండుగ వాతావరణము నెలకొన్నది. వివిధ పార్టీల నాయకులు ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థించారు.





**చింతపల్లి :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఒక ఓటు దేశ భవిష్యత్తును మారుస్తుందని కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కొండూరు. పవన్ కుమార్ అన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తున్నాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఊరే లక్ష్మణ్, మాస భాస్కర్, నగేష్, ఖలీల్, మదార్ తదితరులు ఉన్నారు.



**నల్గొండ టౌన్ :** ఓటు హక్కును వినియోగించుకున్న అడ్వకేట్ కట్టెల శివకుమార్ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు నల్గొండ నియోజక వర్గ 92 పార్లమెంట్ ఎలక్షన్‌లో పోలింగ్ బూత్ 50 జేబిఎస్ స్కూల్ పాతబస్తీ నల్గొండ నందు ఓటు వేయడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని భారత రాజ్యాంగం మరియు రాజ్యాంగ పరిరక్షణకై కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓటు హక్కు కల్పించడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతతో ఓటు వెయ్యాలని తెలియజేయడం జరిగింది.



భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి కుటుంబ సమేతంగా దేవరకొండ రోడ్ ప్రేరణ కాన్సెప్ట్ స్కూల్ యందు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి ఫకీరు మోహన్ రెడ్డి, నాగం హర్షత్ రెడ్డి శ్రీరామ్ రెడ్డి,కొండ నవీన్, హరీష్,శాంతి స్వరూప్, నాయకులు కార్యకర్తలు.



ఎన్‌జి కాలనీలో గల ఎం.వి.ఆర్. హైస్కూల్‌లో కుమారుడు చరిత్ రెడ్డితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మీరు వేసే ఓటు మీ భవిష్యత్తు కోసం అని స్పష్టం చేశారు. పోలింగ్ రోజు సెలవు అని అనుకోకుండా ముందు ఓటు వేసిన తర్వాతే మిగిలిన పనులు చూసుకోవాలని సూచించారు.

**హాలియా :** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ 99వ బూతులో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ మరియు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కుటుంబం సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు మాత్రమే కాదు ఓటు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ప్రతీ ఓటరు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి ఆయన అన్నారు.



సూర్య

మంగళవారం
14 మే 2024

# నోటు తీసుకుని ఓటు వేసి ప్రశ్నించే హక్కుని కోల్పోవద్దు : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు హక్కును వినియోగించుకోవాలని, నోటు తీసుకుని ఓటు వేసి ప్రశ్నించే హక్కుని కోల్పోవద్దని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి తో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పోలింగ్ బూతులను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. జగద్గిరిగుట్ట, గాజులరామారం, బహదూర్ పల్లి, బౌరంపేట్, నిజాంపేట్, ప్రగతి నగర్, చింతల్ లలో పలు పోలింగ్ బూత్ లని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కోలన్ గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, రాము గౌడ్, ఆగం పాండు, బొంగునూరి కిషోర్ రెడ్డి, దివాకర్, చౌదరి, జగన్ తదితర నేతలు పాల్గొన్నారు.

## శ్రీలంక స్టార్టప్‌ల సామర్థ్యాలలో భారతదేశం సహాయం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఈ వారం ప్రారంభంలో ఇన్వెస్ట్ ఇండియా, ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ కొలంబోలోని భారత హైకమిషన్ భాగస్వామ్యంతో, శ్రీలంక యొక్క సోలార్ స్టార్ట్-అప్ ఎకోసిస్టమ్‌ని కలిపి ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించింది. సోలార్‌ఎక్స్ స్టార్ట్-అప్ ఛాలెంజ్ ఏపిఏసి ఎడిషన్, దాని ప్రయోజనాలకు పాల్గొనేవారిని పరిచయం చేయడం ఈ ఈవెంట్ లక్ష్యం. వర్క్‌షాప్‌లో సోలార్‌ఎక్స్ స్టార్ట్-అప్ ఛాలెంజ్‌లో పాల్గొనడం వల్ల కలిగే ఫీచర్లు మరియు ప్రయోజనాలను వివరించే వివరణాత్మక సెషన్‌లు ఉన్నాయి. భారతదేశంలోని పునరుత్పాదక ఇంధన రంగం వృద్ధి సామర్థ్యాన్ని మరియు సహకారానికి ఉన్న అవకాశాలను హైలైట్ చేస్తూ భారత డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ సత్యంజల్ పాండే కీలకోపన్యాసం చేశారు. ఈ రంగంలో శ్రీలంక ప్రారంభ పర్యావరణ వ్యవస్థకు మద్దతుగా రూపొందించిన రాబోయే కార్యక్రమాల గురించి కూడా ఆయన మాట్లాడారు. పాల్గొనేవారిలో శ్రీలంక యొక్క ప్రముఖ ఇంక్యుబేటర్లు మరియు విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఉన్నారు. ఇన్వెస్ట్ ఇండియా, ఐఎస్ఏ , సిఐఎఫ్ ఎఫ్ ద్వారా నడిచే సోలార్‌ఎక్స్ స్టార్ట్-అప్ ఛాలెంజ్, సభ్య దేశాల సౌరశక్తి రంగం ఎదుర్కొంటున్న కొన్ని నిరంతర సవాళ్లకు మూలాధారం అమలు చేయగల, ఖర్చుతో కూడుకున్న, కొలవగల మరియు వినూత్న పరిష్కారాలను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి ఎడిషన్ ఆఫ్రికన్ ప్రాంతంపై దృష్టి పెట్టింది. రెండవ ఎడిషన్ ఏపిఏసి ప్రాంతంపై దృష్టి పెడుతుంది, ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు స్థానిక పరిష్కారాలను కనుగొనడం, సామర్థ్యం పెంపుదల యొక్క అధిక లక్ష్యంతో. ఛాలెంజ్ యుఎస్ డి 15,000 బహుమతిని అందిస్తుంది, అలాగే మెంటర్‌షిప్ మరియు మార్కెట్ యాక్సెస్ అసిస్టెన్స్ కోసం అవకాశాలను అందిస్తుంది. మొత్తంమీద, ఈ ఈవెంట్ సోలార్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో కీలకమైన వాటాదారుల మధ్య సహకారం మరియు జ్ఞాన-భాగస్వామ్యాన్ని పెంపొందించింది, అదే సమయంలో పునరుత్పాదక ఇంధన రంగంలో వృద్ధికి పెరుగుతున్న అవకాశాలను కూడా నొక్కి చెప్పింది.

## దమ్మాయిగూడ మున్సిపల్ 53.02శాతం

### పోలింగ్ కేంద్రాలు 37, ఓటు వినియోగించుకుంది 24,774మంది

కీసర,మేజర్‌న్యూస్ః దమ్మాయిగూడ మున్సిపల్‌లో పరిధిలో పార్లమెంట్ ఎన్నికలకు గానూ 53.02శాతం ఓటింగ్ నమోదైంది. సోమవారం ఉదయం 7గంటలకు మొదలైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఉదయం సమయంలో వేగంగా కొనసాగిన ఓటింగ్ మధ్యాహ్నంకు కొంతమేర మందకొడిగా సాగిన సాయంత్రంకు కొద్దిగా పెరిగింది. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని దమ్మాయిగూడ, ఆహ్మద్‌గూడ, ఆర్‌జికె కాలని, కుందన్‌పల్లి గ్రామాలు ఉండగా ఎన్నికల అధికార బృందం ఓటర్ల దృష్ట్యా 37పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కాగా మొత్తంగా మున్సిపల్ పరిధిలో 46,726మంది ఓటర్లు ఉండగా పరుషులు 12,965, మహిళలు 11,809 మంది మొత్తంగా 24,774మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



పూడూరు మేజర్ న్యూస్ (మే 13): మండల పరిధిలోని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు తహసిల్దార్ రమాదేవి తెలిపారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ 72% గా నమోదైనట్లు తెలిపారు. అనంతరం పలువురు మేధావులు రాజకీయ నాయకులు,మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు కలిగి ఉండి వేయకుండా ఉండరాదని తెలిపారు.

## జంట నగరాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి సోమవారం జంట నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను నగర పోలీసు ఉన్నతాధికారులు,కిందిస్థాయి అధికారులతోకల్సి ఎన్నికల ప్రక్రియను,పోలింగ్ కేంద్రాలవద్దగల పోలీసు బందోబస్తును వరిశీలించారు.

## ఐ.ఎ.ఎస్. కాలనీలోని పోలింగ్ కేంద్రంలో ఓటువేసిన హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్ సోమవారం జూబ్లీహిల్స్‌లోని ఐ.ఏ.ఎస్. కాలనీలోగల బూత్ నెం.43లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## బంట్వారంలో ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

### ★ పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు

బంట్వారం, మేజర్‌న్యూస (మే 13)ః బంటారం మండల పరిదిలోని రొంపల్లి, బంటారం, సల్బత్తాపూర్ తొర్మామిడి, నాగవరం, బస్వాపురం, యాచారం గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభమైంది. రొంపల్లిలో 75 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ వేయడానికి ప్రజలు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులుబందోబస్తు నిర్వహించారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 13)ః పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు మేడిపల్లి కమలానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమ ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. జరిగిన ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ వైపే మొగ్గు చూపినట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.



జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ కుటుంబ సమేతంగా నవోదయ కాలనీ 241 బూత్ లో పార్లమెంట్ ఎన్నికల ఓటును వినోయోగించుకున్నారు జుబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



కాప్రా,మేజర్ న్యూస్..ఉప్పల్ ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి తన ఓటు హక్కును కాప్రా డివిజన్ పరిధిలోని అదిత్యనగర్ లోని విజయ హైస్కూల్ లో క్యూలో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వామ్యంను కాపాడాలని ఆయన కోరారు.



చిత్రపురి కాలనీ కైరోస్ లో తన భార్య మణికొండ మున్సిపాల్ కౌన్సిలర్ హైమాంజిలి వల్లభనేని తో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షులు, చిత్రపురి సొసైటీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని. జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి దంపతులు కందిగూడ మూడవ పోలింగ్ స్టేషన్ లో తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లా డుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియో గించుకోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిని ఎన్నుకోవాలన్నారు.



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్లో గల డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ బిల్డింగ్ లో గల 59 పోలింగ్ స్టేషన్లో తన ఓటు హక్కును వినియోగించుకున్న టి పి సి సి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

## ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయినగర్ లో ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ నాయకులు , ఎండి జాంగిర్ , జలగం చంద్రయ్య, మేడ రామ నరసయ్య, సంగం నర్సింగరావు, సయ్యద్ షకీల్, ఎండి సలీం పాషా, ఎన్ భారతి, ఈ లక్ష్మి, ఎం వాణి, పద్మ, సాంబశివారెడ్డి, సుశీల, వరలక్ష్మి తదితరులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

**సోమవారం శ్రీకృష్ణ నగర్ లో ఓటు వేసిన సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ.**



### డి.పి.ఎస్ పోలింగ్ కేంద్రంలో ఓటేసిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కవిత దంపతులు డివిజన్ పరిధిలోని వైదేహినగర్ డి.పి.ఎస్ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వనస్థలిపురంలో ఓటేసిన సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని వనస్థలిపురంలోని సిద్దార్ధ స్కూల్ పోలింగ్ కేంద్రంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, దేశ అభ్యున్నతి కోసం చట్ట సభలకు మంచి నాయకులను ఎన్నుకోవడం కోసం దేశ పౌరుల ఏకైక ఆయుధం అయిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సంజయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వైదేహినగర్‌లో ఓటేసిన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్‌లోని శ్రీ ఇందు కళాశాల పోలింగ్ బూత్ నెంబర్ 289లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలో ఓటేసిన విద్యార్థిని బెల్లి తేజస్విని



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలోని 322 పోలింగ్ బూత్‌లో కొత్తగా ఓటు వచ్చిన విద్యార్ధిని బెల్లి తేజస్విని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగా ఓటు వచ్చిన సందర్భంగా వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న తన కళాశాల నుంచి వచ్చి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తేజస్విని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాగం కల్పించిన హక్కులను కాపాడుకోవడం కోసం చట్ట సభలకు మంచి నాయకులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## సాగర్ కాంప్లెక్స్‌లో ఓటేసిన కౌలె జగన్నాథం దంపతులు



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః పార్లమెంట ఎన్నికలను పురస్క రించుకొని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తన సతీమణి వెంకటలక్ష్మితో కలిసి శ్రీపురం కాలనీలోని క్రిష్ణవేణి కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును విని యెాగించుకున్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మహేంద్రహిల్స్‌లోని అమృత విద్యాలయం పోలింగ్ కేంద్రంలో ఓటువేసిన బి.జె.పి. అభ్యర్థి కె. మాధవి లత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బి.జె.పి. పార్టీ అభ్యర్థి కె. మాధవి లత సోమవారం తన ఓటు హక్కును మహేంద్రహిల్స్‌లోని అమృత విద్యాలయంలోగల పోలింగ్ బూత్ నెం.121లో వినియోగించుకున్నారు.

## వనస్థలిపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికలను పురస్క రించుకొని వనస్థలిపురంలో సామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత తన సతీమణి భానుప్రియతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి ఈ సారి కాలనీల వాసులు పెద్ద ఎత్తున తరలి రావడం సంతోషదాయకంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలలో మన భారత దేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని, ఈ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి ఎన్నికల్లో స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని కోరారు.

## ఎఫ్‌సిఐ కాలనీలో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పోరేటర్ రాగుల దంపతులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీ పోలింగ్ కేంద్రంలో స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిదుల పని తీరును ప్రజలు తమ ఓటు తీర్పుతో నిర్ణయిస్తారని ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల తెలిపారు. ప్రజా ప్రతినిధులను మార్చి వసే శక్తి ఓటుకు ఉందని ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌ను పురస్కరించుకొని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కి గౌడ్‌తో కలిసి వనస్థలిపురం డివిజన్‌లోని పలు కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.

## మారుతీనగర్‌లో ఓటేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మారుతీనగర్ కాలనీలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డ కమల దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే ప్రజల్లో నమ్మకం ఉందని అందుకోసం పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు.

## గోషామహల్ నియోజకవర్గంలో ఓటు వేసిన స్థానిక ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ః లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన ఎన్నికల్లో గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ తన ఓటును మంగళ్‌హాట్ సమీపంలోగల పోలింగ్ కేంద్రంకువెళ్ళి తన ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

## బంజారాహిల్స్ రోడ్ నెం.10లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃలోక్‌సభ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ సోమవారం తన సతీమణి యాస్మిన్ ఫర్జానా (సీమా ముజీబ్)తోకల్సి సోమవారం బంజారహిల్స్ రోడ్ నెం.10లోగల పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### మల్లాపూర్‌లోని ఏం.పి.పి. స్కూల్ సుభాష్‌నగర్ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎం.బి. కృష్ణా యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃలోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం మల్కాజ్‌గిరి పార్లమెంటరీ సెగ్మెంట్‌లో మల్లాపూర్ ఎం.పి.పి. స్కూల్ సుభాష్‌నగర్‌లోగల పోలింగ్ బూత్ నెం.184లో టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్,సతీమణి,అఖిల భారత యాదవ మహాసభ మల్కాజ్‌గిరి మహిళా అధ్యక్షురాలు ఎం.బి. దుర్గా మాధవి యాదవ్‌లుకల్సి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### నాంపల్లిలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న బి.ఆర్.ఎస్. ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్ న్యూస్ఃలోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా తన కూతురు, పార్టీ సీనియర్ నేత ప్రదీప్ అగర్వాల్‌తోకల్సి పోలింగ్ బూత్‌కువెళ్ళి తమ ఓటు [illegible] వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి బి.ఆర్.ఎస్. అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం తథ్యమని ఆయన జోస్యం పలికారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్





సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఏన్నికల నేపథ్యంలో సోమవారం ఉదయం సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్ కిందిస్థాయి పోలీసు అధి కారులతోకల్సి బజాంఘాట్-నిలోఫర్ ఆసుపత్రి ప్రధాన రోడ్డు మార్గంలోగల నాంపల్లి లైబ్రరీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి, అక్కడి ఏన్నికల ప్రక్రియ తీరును స్వయంగా పరిశీలించారు. ఇదిలా ఉండగా గోషామహల్ నియోజకవర్గంలోని జుమ్మెరాత్‌బజార్ చౌరస్తావద్దగల కమ్యూనిటీహాల్‌లో సోమవారం పోలింగ్ కేంద్రంవద్ద ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరి,క్యూ నిలబడి తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎమ్మెల్యే కుంభం



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః పార్లమెంట్ ఎన్నిక లు కొనసాగుతున్న సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మండలకేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. గ్రామాల్లో పోలింగ్ శాతం ఎలా ఉందని పార్టీ కార్యకర్తలను,నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, నాయకులు మల్లగారి శ్రీనివాస్, పంజాల వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పలాంచి శ్రీకాంత్, నరేష్, కొత్తపల్లి సందీప్, రాళ్లబండి నర్సింగ్ గౌడ్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబండగూడెంలో ఈవీఎంలపై అవగాహన



కోదాడ, మేజర్ న్యూస్ : నల్లబండగూడెంలో ఓటర్లకు ఈవీఎంల గురించి అవగాహన కల్పించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గాదరి పుల్లారావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరామ్, బూత్ అధ్యక్షుడు వెంకయ్య పాల్గొన్నారు.

# మన నల్లగొండ బిడ్డ రాజకీయ సర్వేలకు అడ్డా



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గొల్లగూడ పెద్దబండ కాలనీకి చెందిన మ(ద్రి.భరత్ ముదిరాజ్ తన దైనశైలిలో పేద ప్రజల అభ్యున్నతి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ అలుపెరుగని పోరాట పటిమతో అనునిత్యం ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా మద్రి భరత్ ముదిరాజ్, అతి చిన్న వయసులో సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపికైనా నాటి నుండి బాధ్యత వహించి అంచెలాంచెలుగా వారి కృషి పట్టుదలతో నేడు రాజకీయ పార్టీలకు గెలుపు ఓటమి లు తెల్చిచేప్పేంత స్థాయిలో వారు మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్ ఫలితాలలో వారి 33 జిల్లాల, మండలాల సోషల్ మీడియా సైనిక దళంతో నేడు తెలంగాణ లో జరిగే పార్లమెంట్ ఎలక్షన్ కి వారి సైనిక దళంతో రాష్టమంతా సర్వేలు చేయించి వారి శక్తి సామర్ధ్యం తో ఇటు ప్రజలకు అటు నాయకులకు ఎగ్జిట్ పోల్స్ అందిస్తూ వారు ధైర్య సంకల్పంతో రాజన్న ఫారంతో మొదలెత్తి పెద్ద పెద్ద చాణిక్య లాంటి సర్వేలతో పోటీ పడుతూ తనదైనా శైలిలో పెద్ద పెద్ద ఎమ్మెల్యేలకు సైతం వెన్నుదన్నుగా నిల్చున్నారు. వారు ఈ రోజు జరిగిన పార్లమెంట్ సర్వేలలో గవర్నమెంట్ నుండి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఎగ్జిట్ పోల్స్ బయట పెట్టొద్దు అనే కారణంతో మద్రి.భరత్ ముదిరాజ్ గారు ఎగ్జిట్ పోల్ ని బయట పెట్టలేకపోయామని మున్ముందు కూడా తెలంగాణ రాష్టం లో జరగబోయే ఎన్నికల్లో మా టీం ముందుండి పెద్ద స్థాయిలో ప్రజలకు ఫలితాలను మున్ముందే అందించడంలో సిద్ధంగా ఉంటుందని మద్రి భరత్ ముదిరాజ్ మా మీడియాతో గర్వంగా తెలియజేశారు.

# పోలింగ్ స్టేషన్ సరళిని సందర్శించిన ఎమ్మెల్యే

చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నేడు దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని చింతపల్లి మండల కేంద్రంలో పోలింగ్ సరళని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పర్యవేక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల. గిరి తదితరులు ఉన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది అని సీఎం రేవంత్ రెడ్డి మేన కోడలు వెదిరే మేఘా రెడ్డి కూతురు చందనశ్రీ అన్నారు.సోమవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ప్రజాస్వామ్య భారతదేశంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. పట్టణాలు, నగరాలలో అక్షరాస్యత కలిగి గొప్ప గొప్ప చదువులు చదువుకున్నామని బీరాలు పలికే వారూ దేశ భవిష్యత్తును నిర్ణయించే ఓటు కోసం ఒక ఐదు నిమిషాలు కేటాయించలన్నారు.ఆధునికులమని, హైటెక్ జీవితాలకు అలవాటు పడ్డామని, బయటకు రాలేక ఓటును చులకనగా చూస్తూ ఓటు వేయడానికి బద్ధకించడం సమంజసము కాదన్నారు. నిరక్షరాస్యత ఎక్కువగా కలిగి ఉండి గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారే ఓటును ఎక్కువగా వినియోగించుకోవడం, ఆయా ప్రాంతాల్లోనే ఓటింగ్ శాతం బాగా నమోదు అవుతుందని అన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అన్నారు.ఆ విషయాన్ని నిజం చేస్తూ కార్మికులు, కర్షకులు,శ్రామికులు, కూలీలు ఇలా అన్ని వర్గాలకు చెందిన గ్రామీణులు ఓటు వేయడం తమ బాధ్యతగా భావిస్తున్నారన్నారు.

### సీఎం మేనకోడలు చందన శ్రీ



# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం పోలింగ్ కేంద్రాలను పలుమార్లు పరిశీలించారు.పోలింగ్ ముగిసిన అనంతరం మాట్లాడారు.మండలంలో

### తహసిల్దార్ శ్రీనివాసరావు

మొత్తంగా ఎన్నికలలో ఓటు వేసే ఓటర్లు పురుషులు 14280 మంది ఉండగా, స్త్రీలు 14302 మంది ఉన్నారని మొత్తం 28582 మంది ఓటర్లు ఉండగా ఓటు వేయడానికి 35 పోలింగ్ కేంద్రాలను నాలుగు సెక్టార్లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.కాగా ఆయా గ్రామాల వారిగా తాళ్ళ సింగారం 2496 ఓట్లకు గాను 1826, సోమ్లా తండా 778 ఓట్లకు గాను 595, బక్క హేమ్లా తండ 809 కి 690, టీక్యా తండా 816 కి 662, యడవెల్లి 1748 కి 1380, లింగంపల్లి 1916 కి 1518, మాచినపల్లి 1680 కి 1332, బికుమల్ల 1131 కి 736, పెదనెమిల 1751 కి 1261, దిర్శనపల్లి 844 కి 636, మిర్యాల 2641 కి 1958, అలుగునూరు 771 కి 554, నూతనకల్ 4492 కి 3259, చిల్పకుంట్ల 2836 కి 1939, వెంకేపల్లి 1429 కి 1061, ఎర్రపహాడ్ 2544 కి 1699 ఓట్లు పోలైనట్లు వారు తెలిపారు. మొత్తం 28,582 ఓట్లకు గాను 21107 ఓట్లు పోలైనట్లు, మొత్తం 73.84 శాతం ఓట్లు పోలైనట్లు వారు తెలిపారు.గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును నిర్వహించారు.పోలింగ్ కేంద్రాలను మండల అధికారులు అనుక్షణం పర్యవేక్షించారు.పర్యవేక్షించిన వారిలో ఎంపీడీవో సునీత, తుంగతుర్తి సీఐ శ్రీను, స్థానిక ఎస్సై జూకురు సైదులు,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎం లు,ఎన్నికల సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 24,71,283.